జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, ఫిబ్రవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం





## చేనేత వస్త్రం బహుకరణ ఆనందం

- మంత్రి లోకేష్

ఉండవల్లి, మహానాడు: మంగళగిరికి చెందిన తెలుగుదేశం పార్టీ అభిమాని జంజనం మల్లేశ్వరరావు, ఆయన కుమారుడు కార్తికేయ బుధవారం నన్ను కలిశారు. మా కుటుంబ సభ్యుల చిత్రాలతో వారు నేసిన చేనేత వస్త్రాన్ని బహూకరించడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. మంగళగిరి నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు వారు ఆసక్తి చూపడం అభినందనీయం. వారికి పూర్తి సహాయ, సహకారాలు అందించడానికి మా టీమ్ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.





## పరమశివుని ఆశీస్సులతో
# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి
- ఆలయాల అభివృద్ధిపై ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ప్రైవేట్ చానెల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం

నంబూరు: ఆ పరమశివుని ఆశీస్సులతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలి. రంజని అఖాడా మహామండలేశ్వర్ స్వామి కైలాసానంద గిరిజీ మహరాజ్ తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. గుంటూరు జిల్లా నంబూరు నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా జరిగిన ప్రైవేట్ చానెల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... పవిత్ర కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. కైలాసానంద గిరి జీ మహరాజ్ గారితో ఉంటే ఎంతో శక్తి వస్తోంది. దీక్షతో ఆయన కుంభమేళా ఘనంగా నిర్వహించారు.

నేడు ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు అందరిలో టెన్షన్ ఎక్కువవుతోంది. దేవునిపై భారం వేసినప్పుడు ధైర్యం వస్తుంది. ఒకప్పుడు చిన్న ఆపరేషన్ కోసం అమెరికా వెళ్లేవాళ్లం. కానీ నేడు ఏఐ సాయంతో మెరుగైన సేవలు పొందుతున్నాం. మనశ్శాంతికి మాత్రం ఎటువంటి మందు లేదు. ఇందుకు దేవుని ఆరాధనే పరిష్కారం.

ఎన్డీఏ ప్రభుత్వం దేవాలయాలపై దృష్టి పెట్టింది. ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మన పిల్లలకు ఆధునిక మిగతా.. 2లో



## వైసీపీ నేతలకు కలిసిరాని
# మై హోమ్ భోజా

- నిన్న వంశీ, నేడు పోసాని
- అక్కడి నుంచి ఖాళీ చేస్తున్న వైసీపీ నేతలు

హైదరాబాద్, మహానాడు: అధికారం కోల్పోయాక వైసీపీ కీలక నేతలు హైదరాబాద్ నగరంలోని అత్యంత విలాసవంతమైన నివాస సముదాయం "మై హోమ్ భోజా"ను తమ అడ్డాగా మార్చుకున్నారు. కానీ, ఈ విలాసవంతమైన విలాసాల స్వర్గం వారికి కలిసిరావడం లేదు. కేవలం 15 రోజుల వ్యవధిలో, ఇద్దరు కీలక నేతలు – వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళి – ఈ "మై హోమ్ భోజా"లోనే ఆంధ్రప్రదేశ్ పోలీసుల చేతికి చిక్కారు. ఈ వరుస అరెస్టులతో ఆ నివాస సముదాయంలో ఉంటున్న మిగిలిన వైసీపీ నేతలు హడలిపోతున్నారు. భయాందోళనలతో మకాం మార్చే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

వల్లభనేని వంశీ, పోసాని కృష్ణ మురళి వైసీపీ అధికారంలో ఉండగా చంద్రబాబునాయుడు కుటుంబాన్ని, టీడీపీని, పవన్ కల్యాణ్‌ను దారుణంగా దూషించిన విషయం తెలిసిందే.



03

నర్సులకు విదేశీ భాషా కోర్సులు!



07

వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలి



07

రాహుల్ గాంధీ పేరిట భట్టి పూజలు

## చినకాకాని 100 పడకల ఆస్పత్రి
# దేశంలోనే నెం.1 కావాలి!

- ప్రశాంత వాతావరణంలో వైద్యులు పనిచేసేలా తీర్చిదిద్దాలి
- మంగళగిరి ప్రజలకు అత్యుత్తమ వైద్యం అందించేలా సౌకర్యాలు
- ఆసుపత్రి భవన నమూనాపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



ఉండవల్లి, మహానాడు: మంగళగిరి చినకాకాని వద్ద ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రిని దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో బుధవారం ఆసుపత్రి భవన నమూనాపై అధికారులతో మంత్రి సమీక్షించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవన నమూనాను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి. అత్యాధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దాలి. వంద పడకల విభాగంలో దేశానికి రోల్‌మోడల్‌గా ఆసుపత్రి నిలవాలి. ప్రశాంత వాతావరణంలో వైద్యులు పనిచేసేలా ఉండాలన్నారు. రోగులకు అత్యుత్తమ వైద్యం అందించేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలి.

ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేందుకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. మిగతా.. 2లో



03

భారత్‌తో కలిసి పనిచేస్తే 'గ్లోబల్ హెల్త్‌కేర్' అద్భుతంగా ఉంటుంది



05

పాయకరావుపేటలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయండి




02

3,132 కిలోమీటర్లు నన్ను శివుడే నడిపించాడు

## వ్యాపారం కోసం స్మగ్లర్లను హీరోలుగా చూపించొద్దు!

- శంభాజీలాంటి సినిమాలు రావాలి
- యువత ఈ సినిమాలతో స్ఫూర్తి పొందాలి
- సినిమా వీక్షించిన అనంతరం మీడియాతో మంత్రి సత్యకుమార్ యాదవ్



విజయవాడ, మహానాడు: బీజేపీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం ఇక్కడ శంభాజీ సినిమాను వీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడున్నర ఏళ్ళ తరువాత సినిమా చూశాను. ఒక వీరుడి సినిమా చూశాననే ఆనందం కలిగింది. ఒక వీరుడి ముగింపు అలా జరిగినందుకు వేదన కలిగింది. ఛత్రపతి శివాజీ, శంభాజీ మహారాజ్‌లను మొదటి స్వాతంత్ర్య యోధులుగా చెప్పాలి. అలాంటి వారి చరిత్ర సినిమాగా తీసినందుకు దర్శక, నిర్మాతలను అభినందిస్తున్నా.. సమకాలీన చరిత్రకారులపైన సినిమా తీయాలి. వ్యాపారం కోసం స్మగ్లర్లను హీరోలుగా చూపించే విధానం మిగతా.. 2లో

## ఫేజ్-2కు అనుమతిస్తే...
# భాగ్యనగరి అంతటా 'మెట్రో' పరుగులు!

- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ కు నిధులు అవసరం
- రీజినల్ రింగ్ రైల్... డ్రైపోర్ట్‌లు మంజూరు చేయండి
- సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించండి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

ఢిల్లీ: హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశిం చిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్–2కు అనుమతిం చాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మిగతా.. 2లో





## తలకు మాసిన నిర్ణయాలతో
# తెలంగాణ దివాళా

- వేధింపులకు దిగడానికి సీఎంకు సిగ్గనిపించడం లేదా ?
- ఎక్స్ వేదికగా రేవంత్ సర్కారుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

హైదరాబాద్: చేతకాని పాలనతో తెలంగాణను పూర్తిగా ఆగం చేసి, వాస్తవాలను బయటపెట్టిన అధికారులపై కక్షకట్టడం ముఖ్యమంత్రి మూర?త్వానికి నిదర్శనం. తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్ అబ్ స్ట్రాక్ట్ (అట్లాస్) రిపోర్టుతో బీఆర్ఎస్ దార్శనిక పాలనకు, దద్దమ్మ కాంగ్రెస్ పాలనకు ఉన్న స్పష్టమైన తేడా, నాలుగు కోట్ల సమాజం ముందు బట్టబయలు కావడంతో మిగతా.. 2లో

## పోసాని కృష్ణమురళి అరెస్టు

హైదరాబాద్: వైసీపీ నాయకుడు, సినీ నటుడు పోసాని కృష్ణమురళిని పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని రాయదుర్గం మై హొం భుజా అపార్టుమెంటులో ఉంటున్న ఆయనను రాయచోటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనను అరెస్టు చేయడానికి వచ్చిన పోలీసులతో పోసాని వాగ్వాదానికి దిగారు. పోలీసులు పోసానిని అతికష్టం మీద అదుపులోకి తీసుకున్నారు. పోసానిపై గతంలో అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సినిమా పరిశ్రమపై విమర్శలు చేశారని స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు, పోసాని పై పోలీసులు కేసు నమోదు చేశారు.



ఈ కేసుకు సంబంధించి రాజంపేట కోర్టు పోసానిపై నాన్–బెయిలబుల్ వారెంటును జారీ చేసింది. ఈ నేపథ్యంలో పోలీసులు రాయదుర్గం చేరుకొని పోసాని కృష్ణమురళిని అదుపులోకి తీసుకున్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 27, ఫిబ్రవరి 2025 ‖


## పరమశివుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి





**మొదటి పేజీ తరువాయి..**

పరిజ్ఞానం ముఖ్యమే. అవన్నీ సంపద సృష్టికి పనికివస్తాయి. దాంతోపాటు ఆధ్మాత్మిక చింతన కూడా అవసరం. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నాం. మోదీ, పవన్, నాపై నమ్మకంతో ప్రజలు అఖండ విజయం అందించారు. ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతాం. పేదరికం లేని సమాజం నా లక్ష్యం. మన రాష్ట్రం, మన దేశం సుభిక్షంగా, సుసంపన్నంగా ఉండాలని ఆ పరమశివుని కోరుకున్నట్టు సీఎం చంద్రబాబు అన్నారు.

## చినకాకాని 100 పడకల ఆస్పత్రి
# దేశంలోనే నెం.1 కావాలి!

**మొదటి పేజీ తరువాయి..**

డాక్టర్లు, పేషంట్లు, విజిటర్స్ కోణంలో జోన్లు రూపొందించాలని అధికారులకు సూచించారు. పేరెన్నికగన్న ఆసుపత్రుల భవన నమూనాలను పరిశీలించి అందకనుగుణంగా మార్పులు, చేర్పులు చేయాలన్నారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు. పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాను రూపొందించాలని సూచించారు.

ఈ సమావేశంలో ఏపీఎమ్ఎస్ఐడీసీ(ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) సీఈ జి.సుధాకర్ రెడ్డి, ఎస్ఈ వి.చిట్టిబాబు, ఈఈ సీవీ రమణ, భార్గవ్ గ్రూప్ చీఫ్ ఆర్కిటెక్చర్ శ్రీమతి నిఖిల, ఏపీఎమ్ఎస్ఐడీసీ డీఈఈ ఎమ్. హనుమంతరావు నాయక్, ఏఈ జి.గోపీచంద్, ఏఈ కె.శివ సత్యనారాయణ, భార్గవ్ గ్రూప్ డీజీఎమ్ ఏ.శ్యామ్ కిషోర్, సీనియర్ ఇంజనీర్ డి.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారం కోసం స్మగ్లర్లను
# హీరోలుగా చూపించొద్దు!

**మొదటి పేజీ తరువాయి..**

సరికాదు. హీరోలు గంజా, డ్రగ్స్ తీసుకునేవి చూపించకూడదన్నారు. ఇంకా, మంత్రి ఏమన్నారంటే.. వీరసావర్కర్ వర్ధంతి సందర్భంగా మరొక వీరుని సినిమా చూశాను. సూరత్ నుంచీ తంజావూరు వరకూ హిందూ సామ్రాజ్యం నెలకొల్పాడు శంభాజీ. మన దేశానికి వలస పాలకులను గొప్ప హీరోలుగా చరిత్రకారులు సృష్టించారు. 60 ఏళ్ళకు పైగా ఏలిన ఒక పార్టీ మనకు మొఘలులు గొప్పవారనే భావన కలిగించింది.

తల్లి, తండ్రి, సోదరులను చంపిన వారిని గొప్పవారుగా ఆ పార్టీ నూరిపోసింది. తండ్రిని కారాగారానికి పంపి చంపిన చరిత్ర హీనుడి గురించి గొప్పగా ఆ పార్టీ చెప్పింది. శంభాజీ, శివాజీ లాంటి వారి చరిత్ర మనం చదువుకోవాలి. నేటి యువత ఈ సినిమా చూడాల్సిందే. ఛత్రపతి శివాజీ మహారాజ్ సనాతన హిందూ ధర్మం కోసం పోరాడి హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించారు. భరత జాతి బిడ్డల స్ఫూర్తిగా చరిత్రపుటల్లో నిలిచిపోయారు. ఇటువంటి మంచి సందేశం ఇచ్చే సినిమాలు మరిన్ని రావాలి. బీజేపీ సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, ఎన్టీఆర్ బీజేపీ జిల్లా నేతలు, పలువురు సినిమాను వీక్షించారు.

## కలెక్టర్, ఆర్డీవో కార్యాలయాల
# జప్తుకు ఆదేశాలు

**- సంచలన తీర్పు ఇచ్చిన కోర్టు**

**నిర్మల్:** నిర్మల్ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయం స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు నిర్మల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ తీర్పు వెల్లడించారు. భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో కలెక్టర్, ఆర్డీవో జాప్యం చేసిన నేపథ్యంలో నిర్మల్ కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది.

గడ్డెన్న , శ్రీరాంసాగర్ జలాశయాల నిర్మాణంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో నిర్లక్ష్యం వహించారని.. కోర్టు తీర్పులను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నిర్మల్ జిల్లా కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయాలను స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు నిర్మల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ తీర్పు వెల్లడించారు. దీంతో భూ నిర్వాసితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## తలకు మాసిన నిర్ణయాలతో
# తెలంగాణ దివాళా

**మొదటి పేజీ తరువాయి..**

ముఖ్యమంత్రికి మింగుడుపడటం లేదు.

బీఆర్ఎస్ హయాంలో సాధించిన ఘనమైన గతాన్ని తొక్కిపెట్టడం, అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపడం ఎవరికీ సాధ్యం కాదని ఈ సీఎం గుర్తుపెట్టుకోవాలి. 14 నెలలుగా ప్రధాన ప్రతిపక్షంపై సాగిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చాలదన్నట్టు, ఇప్పుడు అధికార యంత్రాంగంపై కూడా వేధింపులకు దిగడానికి సీఎంకు సిగ్గనిపించడం లేదా ?

తలసరి ఆదాయంలో నంబర్ వన్ గా ఉన్న రాష్ట్రాన్ని, తలకు మాసిన నిర్ణయాలతో దివాళా తీసే స్థితికి తెచ్చి ఇప్పటికే క్షమించరాన్ని పాపాన్ని మూటగట్టుకున్నారు. వాస్తవ గణాంకాలను జీర్ణించుకోలేక, తమ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ సర్కారు చేస్తున్న ఈ చిల్లర చేష్టలు మానుకుంటే మంచిది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో వ్యవసాయరంగంలో సాధించిన విప్లవం, పారిశ్రామిక రంగంలో పరుగులు పెట్టిన ప్రగతి పథం.. ప్రజల గుండెల్లో శాశ్వతంగా పదిలం కేవలం వైబ్ సైట్ నుంచి రిపోర్టులను తొలగించినంత మాత్రాన, చేయని తప్పుకు అధికారులపై వేటు వేసినంత మాత్రాన.. తెలంగాణ పదేళ్ల ముఖచిత్రాన్ని, చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించిన స్వర్ణయుగాన్ని చెరిపేయడం ఈ ముఖ్యమంత్రి వల్లే కాదు. ఢిల్లీ పార్టీ ముత్తాతలకు కూడా సాధ్యం కాదు.

# ఫేజ్-2కు అనుమతిస్తే... భాగ్యనగరి అంతటా 'మెట్రో' పరుగులు!

**మొదటి పేజీ తరువాయి..**

గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్–2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతించాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయిన దృష్ట్యా ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలిపారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత (కనెక్టవిటీ) సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని



సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నాయని, ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.





# 3,132 కిలోమీటర్లు నన్ను శివుడే నడిపించాడు

- బాబు అరెస్ట్ తర్వాత శివుడిపై భక్తి పెరిగింది
- మంత్రి నారా లోకేష్

**అమరావతి:** నిరంజనీ పీఠాధీశ్వర్ స్వామీజీ శ్రీశ్రీశ్రీ మహా మండలేశ్వర్ కైలాసానంద గిరిజా మహారాజ్ గారికి భక్తి పూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను. శ్రీశ్రీశ్రీ మహామండలేశ్వర్ కైలాసానంద గిరిజా మహారాజ్ గారిని ఇక్కడ ఇలా కలుసుకోవడం, ఆయన ఆశీర్వాదం తీసుకోవడం గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. బాబు అరెస్ట్ తర్వాత నా ఆలోచన మారింది. శివుడిపై భక్తి పెరిగింది. రాముడిలానే కాదు.. అప్పుడప్పుడు శివుడిలా మారాలి. శివుడి గురించి తెలుసుకొని నేను ఎన్నో విషయాలు ఫాలో అవుతున్నానని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఒక ప్రైవేట్ చానెల్ ప్రారంభోత్సవానికి హాజరయిన లోకేష్ మాట్లాడుతూ, నేను రోజు సమావేశాలు పెట్టుకునే రూమ్ లో కూడా శివుడి విగ్రహం ఉంటుంది. ప్రతి రోజూ శివుడ్ని పూజిస్తాను. శివుడ్ని తలచుకున్నా, అయన విగ్రహాన్ని చూసినా నాకు ధైర్యం వస్తుంది. నేను యువగళం పాదయాత్ర మొదలుపెట్టినప్పుడు నడవలేడు అంటూ అనేక విమర్శలు చేశారు. నేను శివ భక్తుడిని...226 రోజులు..3,132 కిలోమీటర్లు నన్ను శివుడే నడిపించాడు. సత్యం..శివం..సుందరం. శుభాలను ఇచ్చేవాడు ..శివుడు. అందరికీ సంతోషాన్ని పంచేవాడు శివుడు.















నంబూరు వద్ద 'మహాభక్తి ఛానల్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు. మహారుద్రాభిషేకంలో పాల్గొన్న ముఖ్యమంత్రి

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, ఫిబ్రవరి 2025

## ఓంకార నాదం ప్రతి ఇంట మారుమోగాలి

◆ **మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు ఆనం, దుర్గేష్**

**అమరావతి, మహానాడు:**
ప్రతి ఇల్లు ఓంకార నాదంతో మారుమోగాలని, లయకారుని కరుణ కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలందరికీ



మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. బోలా శంకరుడు, కాశీ విశ్వేశ్వరుడు, సర్వాంతర్యామి అయిన మహాదేవుడు ఎల్లవేళలా దివ్య ఆశీస్సులు ప్రజలందరికీ ప్రసాదించాలని రాష్ట్ర మొత్తం ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రంతో, ఓంకార దమరుక నాదాలతో మారుమోగుతూ మహాదేవుడిని ప్రార్థించాలని మంత్రి కోరారు.

రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, రాష్ట్ర ప్రభుత్వంపై, రాష్ట్ర ప్రజలందరిపై ఆ పరమశివుని దివ్య ఆశీస్సులు నిండుగా ఉండాలని, ఈ



మహాశివరాత్రి సకల శుభాలు అందించాలని మనసారా కోరుకుంటున్నట్టు మంత్రి పేర్కొన్నారు.

**మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దుర్గేష్**

శివునికి అభిషేకాలు, పూజలు, ఉపవాసాలు, జాగరణలు అత్యంత భక్తిశ్రద్ధలతో, స్వచ్ఛమైన హృదయంతో నిర్వహించి శివుడి కృపకు పాత్రులు కావాలని సూచించిన మంత్రి దుర్గేష్ కోరారు. మహాశివరాత్రి రోజున ఆ శివపార్వతుల అనుగ్రహం ప్రజలపై, రాష్ట్రంపై ఉండాలని మనసారా కోరుకుంటున్నట్టు, మహా శివుడి కృప ప్రజానీకంపై ఎల్లవేళలా ఉండాలని, ఆధ్యాత్మిక జ్ఞానోదయాన్ని, శాంతిని, సంపద, శ్రేయస్సును అందించాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్టు పేర్కొన్నారు. మహాశివరాత్రి గొప్ప పర్వదినం అని, శివుని విలువలను, లీలలను అర్థం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.

## ప్రధాన ప్రతిపక్ష గుర్తింపుపై కూటమి నిరంకుశ వైఖరి

◆ **అసెంబ్లీలో ప్రశ్నించే ప్రధాన ప్రతిపక్షమే లేకుండా పాలన సాగిస్తారా?**

◆ **కూటమి ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ఆగ్రహం**

**తాడేపల్లి, మహానాడు:** ప్రజాస్వామ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ అసెంబ్లీలో అసలు ప్రధాన ప్రతిపక్ష గుర్తింపునే ఇవ్వకుండా, ప్రశ్నించే గొంతు



వినిపించకుండా కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయ ఇన్ చార్జి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడారు. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు అంటే ఏదో రాజకీయపరమైన హోదాగా కూటమి పార్టీలు విషప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు అనేది ఒక బాధ్యత, దీనివల్ల అసెంబ్లీలో ఎక్కువ సమయం ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు ఉండే అవకాశం వైయస్ఆర్ సీపీకి దక్కుతుందన్నారు. దీనిని కూడా వక్రీకరించడం దుర్మార్గమన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

ఏపీ అసెంబ్లీలో నాలుగు పార్టీలు ఉంటే, దానిలో మూడు పార్టీలు ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నాయి. మిగిలిన వైయస్ఆర్ సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించాల్సి ఉంది. పార్లమెంట్ చట్టం 1977 ప్రకారం సభలో సభ్యుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రధాన ప్రతిపక్షంను గుర్తించాలి. కూటమి ప్రభుత్వం దీనిని ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపును వైయస్ఆర్ సీపీ కోరుతుంటే దీనిని రాజకీయం చేయడం దుర్మార్గం. దీనిపై కూటమి పార్టీలు చేస్తున్న ఈ విమర్శలను చూసి ప్రజాస్వామికవాదులే ఆశ్చర్యపోతున్నారు.

తొమ్మిది నెలల కూటమి పాలనపై ఇప్పటికే ప్రజల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత ప్రారంభమైంది. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎక్కడా నెరవేర్చడం లేదు. మరోవైపు గ్రూప్ -2 నిరుద్యోగులు, మిర్చి రైతులు, విద్యుత్ చార్జీల భారంను మోయలేని ప్రజలు బాహాటంగానే ప్రభుత్వం మీద తమ నిరసనను తెలియచేస్తున్నారు. వీటన్నింటినీ ప్రజల పక్షాన ఎక్కడ వైయస్ఆర్ సీపీ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎండగడుతుందోననే భయంతోనే కూటమి ప్రభుత్వం ఉంది.

శాసన మండలిలో ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షంగా వైయస్ఆర్ సీపీ అనేక ప్రజాసమస్యలపై మాట్లాడుతోంది. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు ఉండటం వల్ల వైయస్ఆర్సీపీ సభ్యులకు ఎక్కువ సమయం లభిస్తోంది. తాజాగా వైస్ చాన్సలర్ల బలవంతపు రాజీనామాలపై ప్రభుత్వాన్ని నిలదీయడంతో సమాధానం చెప్పలేక కూటమి ప్రభుత్వం కంగారు పడింది. గవర్నర్ ప్రసంగంలో మాట్లాడించిన మాటలు, చెప్పించిన అబద్దాలపై నిలదీయడంతో అధికారపక్షం నీళ్ళు నమిలింది.

సభలో ప్రధాన ప్రతిపక్షం లేకుండా చర్చలు జరిగితే వాటిని అర్థమవంతమైనవని అంటారా? ప్రధాన ప్రతిపక్షంగా ప్రశ్నించే వాటికి ధీటుగా సమాధానం చెప్పగలిగితేనే కూటమి ప్రభుత్వ పాలనా సామర్థ్యం ప్రజలకు తెలుస్తుంది. ఇటువంటి సంప్రదాయాలకు తిలోదకాలు ఇస్తూ, అసలు ప్రధాన ప్రతిపక్ష గుర్తింపే లేకుండా, ప్రశ్నించేవారే లేకుండా ఏకపక్షంగా పాలనను సాగించాలని అనుకోవడం నిరంకుశత్వం అవుతుంది. సంఖ్యాబలం రీత్యా మాకే ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు వస్తుందంటే, జనసేన పార్టీ కూటమి ప్రభుత్వం నుంచి బయటకు వచ్చి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించాలి.

## కళాకారిణికి మంత్రి లోకేష్ అభినందనలు








**ఉండవల్లి, మహానాడు:**
పెయింటింగ్‌లో భిన్నమైన శైలితో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన మంగళగిరికి చెందిన పఠాన్ జైనబ్ ఖాన్ బుధవారం నన్ను కలిశారు. ఆమె ఏడు గంటలపాటు శ్రమించి, 318 విస్తరాకులను ఒకటిగా చేసి 10ఐ12 సైజులో సర్దార్ భగత్ సింగ్ చిత్రాన్ని ఆవిష్కరించారు.
నా నియోజకవర్గానికి చెందిన జైనబ్ ఖాన్ ఈ రికార్డు సాధించడం గర్వంగా భావిస్తున్నాను అని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

◆ **సర్వాంగ సుందరంగా ముస్తాబయిన శైవ క్షేత్రాలు**

◆ **శివనామస్మరణతో భక్తుల సందడి**

◆ **ప్రజలకు ఆ శంకరుడు సకల శుభాలను, ఆనంద ఆరోగ్యాలను అనుగ్రహించాలని కోరుకుంటున్నా...**

◆ **తంగిరాల సౌమ్య**

**నందిగామ, మహానాడు:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో మహాశివరాత్రి పర్వతనాన్ని పురస్కరించుకొని. కోనయపాలెం, కూడలి గ్రామాల్లో దేవాలయంలో స్వామి వారిని బుధవారం ఉదయం ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దయతో సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ నాయకత్వంలో ఏపీలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. ఉపవాసాలు, జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని



కొలిచే పర్వదినం మహా శివరాత్రి అని తంగిరాల సౌమ్య అన్నారు. ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## నర్సులకు విదేశీ భాషా కోర్సులు!

◆ **విదేశాల్లో ఉద్యోగ అవకాశాల కోసం కొత్త ప్రణాళిక**

◆ **సమగ్ర ప్రతిపాదనలు కోరిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**అమరావతి, మహానాడు:**
విదేశాల్లో ఉపాధి అవకాశాలను పెంచడం కోసం నర్సింగ్ కోర్సులు అభ్యసించే విద్యార్థుల కోసం విదేశీ భాషా కోర్సులను ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ముందుగా 13 ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో ఇటువంటి కోర్సులను ప్రవేశపెట్టాలనే ప్రతిపాదన ఉంది. ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ విషయంలో మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులతో చర్చలు జరిపి ఈ అంశంపై సమగ్ర ప్రతిపాదనలు సమర్పించాలని కోరారు.

నర్సింగ్ విద్యార్థులు సంబంధిత ఆతిథ్య దేశాలకు ఆమోదయోగ్యమైన నైపుణ్య స్థాయిని పొందేందుకు అవసరమైన విదేశీ భాషల బోధనా వ్యవధి, విదేశీ భాషా సర్టిఫికెట్ల ప్రదానం వంటి అంశాలను పరిశీలించాలని మంత్రి వైద్య విద్య డైరెక్టర్‌ను ఆదేశించారు. దీనితో పాటు ప్రవేశపెట్టాలని ప్రతిపాదించిన వివిధ విదేశీ భాషల కోర్స్ లలో బోధకుల లభ్యత వంటి అంశాలతో పాటు ఈ కోర్సులను పాఠ్యాంశాల్లో భాగంగా లేదా విడిగా ప్రత్యేకాంశాలుగా బోధించాలా అన్న అంశాలను కూడా పరిశీలించాలని ఆయన తన ఆదేశాలలో సూచించారు. విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి నర్సింగ్ విద్యార్థుల భాష,



కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపీఎస్‌డీసీ)తో కలిసి ఈ విదేశీ భాషా కోర్సులను ప్రవేశపెట్టాలని మంత్రిత్వ శాఖ ఆలోచిస్తోంది.

వైద్య విద్య డైరెక్టరేట్ 7,000 మందికి పైగా నర్సింగ్ విద్యార్థుల అభిప్రాయాలు, భాషా ప్రాధాన్యతలను కోరింది. వారు జర్మన్, జపనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్ వంటి భాషలలో ప్రావీణ్యం సంపాదించడానికి ఇష్టపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో 500 కి పైగా నర్సింగ్ కళాశాలలు, పాఠశాలల నుండి ఏటా 30,000కి పైగా నర్సులు శిక్షణ పొందుతున్నారు.







## భారత్‌తో కలిసి పనిచేస్తే 'గ్లోబల్ హెల్త్‌కేర్' అద్భుతంగా ఉంటుంది

◆ **కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, మహానాడు:** హైదరాబాద్ ముత్యాల నగరంగానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్‌గా ఖ్యాతికెక్కింది. ఈ నేపథ్యంలో 22వ ఎడిషన్ బయో ఆసియా-2025 లాంటి గ్లోబల్ ఈవెంట్స్ నగర వేదికగా జరగడం, హెల్త్‌కేర్ రంగంలోని సాంకేతికత, సుస్థిరమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
బయో ఏషియా-2025 సదస్సు ముగింపు కార్యక్రమం బుధవారం ఇక్కడ జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొని, మాట్లాడారు.

లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోంది. డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు మందులు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ప్రపంచ అవసరాల్లో 60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, 20 శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నాం. పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయింది. 2014లో 15 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024లో ఇది 27.85 బిలియన్ డాలర్లకు పెరిగింది.

భారత్‌లో ఫార్మా ఉత్పత్తులతోపాటు వివిధ రంగాల్లోనూ ఎగుమతులు




పెరిగాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంపై కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తంలో పెట్టుబడులు పెడుతున్న కారణంగానే.. ఈ మార్పులు సాధ్యమవుతున్నాయి. ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలో దేశంలో వస్తున్న ఆర్థిక సంస్కరణల కారణంగా.. భారతదేశం ఇటీవలే అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. సమీప భవిష్యత్తులోనే మూడో స్థానానికి ఎగబాకుందనే విశ్వాసం మాకుంది.

ప్రధాన మంత్రి మోదీ దూరదృష్టి ఫలితంగా.. రక్షణ రంగంలో దిగుమతులు చేసుకునే పరిస్థితి నుంచి టాప్ -25 ఎగుమతుల దేశాల జాబితాలో చేరాం. 2014లో ఒక్క మొబైల్‌ఫోన్ కూడా ఎగుమతి చేయలేని పరిస్థితినుంచి.. ఇప్పుడు రూ. 1.28 లక్షల కోట్ల విలువైన మొబైల్‌ఫోన్లను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం.

రానున్న రెండేళ్లలో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. 2030 నాటికి ఏకంగా 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాము. 2047కల్లా భారత్ 18 వేల డాలర్ల తలసరి ఆదాయంతో 30 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. ప్రధానమంత్రి విజన్, వేగంగా సమర్థవంతంగా పథకాల అమలు, యువశక్తి సామర్థ్యం, వివిధ రంగాల్లో నిపుణులు, పారిశ్రామికవేత్తలందరి కృషికారణంగానే ప్రగతి సాధిస్తున్నాం.

2014కు ముందు 'ఫియర్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 2014 తర్వాత 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా దేశం పరివర్తనం చెందింది. ఇదంతా కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల కారణంగానే సాధ్యమైంది. జీఎస్టీ అమలులో అన్ని రంగాల పరిశ్రమలు లబ్ధి పొందాయి, ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కారణంగా.. మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారికి కూడా నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి.

కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా భారత్‌లో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని పలు అంతర్జాతీయ సంస్థలు తమ నివేదికల్లో పేర్కొన్నాయి. ఇటీవల కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితిని రూ.12 లక్షల వరకు పెంచడం భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలాన్నిస్తుందని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం 'బల్క్ డ్రగ్ క్యాపిటల్', 'వ్యాక్సిన్ క్యాపిటల్'గా పురోగతి సాధించింది. అలాగే ఐటీ ఎగుమతుల్లో లీడర్‌గా నిలిచింది. 2024లో భాగ్యనగరంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా రూ. 1.2 లక్షల కోట్ల ఐటీ సేవలు ఎగుమతులు జరిగాయి.

ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో అంతర్జాతీయంగా పరిశోధనలు, ఏఐ- హెల్త్ కేర్, తయారీ రంగంలో ఎంతో వృద్ధి చెందుతూ 'వసుధైవ కుటుంబకం' భావనకు ప్రతిబింబంగా భారత్ నిలుస్తోంది. భారత్ ఫార్మా రంగంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది. దేశంలోని ఫార్మా ఆదాయంలో 35 శాతం, బల్క్ డ్రగ్స్ లో 40 శాతం ఆదాయం భాగ్యనగరం నుంచే వస్తోంది. 800 ఫార్మా, బయోటెక్, మెడిటెక్ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి. హైదరాబాద్‌లో ఐఐటీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ (నైపర్), సీసీఎంబీ, ఐఎస్‌బీ, నల్సార్, డీఆర్‌డీవో వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి టాలెంటెడ్ యువకులు ఆయా రంగాల్లో సత్తాచాటేందుకు సిద్ధంగా ఉన్నారు.

హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, ఫార్మాసిటీ, మెడికల్ డివైజెస్ పార్కు వంటివి విదేశీ పెట్టుబడులను ఆకర్షించి, 2047 నాటికి 500 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఎకానమీ సృష్టి దిశగా అడుగులు వేసే అవకాశాలు హైదరాబాద్ లో మెండుగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ రంగానికి ఊతమిచ్చేందుకు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'మెడ్‌టెక్ మిత్ర' వంటి వేదికలు.. ఆవిష్కర్తలకు, స్టార్టప్స్, భాగస్వామ్యపక్షాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు దోహదపడుతున్నాయని చెప్పారు. గ్లోబల్ హెల్త్‌కేర్ రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ఇన్నొవేటర్లు, శాస్త్రవేత్తలు భారత్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని కోరుతున్నాను. మనమంతా కలిసి హెల్త్‌కేర్ రంగాన్ని మరింతగా తీర్చిదిద్దుదామన్నారు. అనంతరం వివిధ రంగాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.

## కైలాస వాసా ఓ ఈశ్వరా..

కైలాస వాసా ఓ ఈశ్వరా ....
కాస్తయినా నా యందు దయ చూపరా.....
శ్రీశైలా వాస ఓ ఈశ్వరా
కూసింత నన్ను కరుణించరా.....

నా కన్నుల్లో కన్నీరు ఉప్పొంగిన...
నా గుండెల్లో బాధ ఎంతో కమ్మేసినా....
నా శ్వాసల్లో మిగిలింది నీ నామమే...
నా ఆశల్లో బ్రతికుంది నీ రూపమే...

అనునిత్యం పలికెను నీ పేరునే...
ప్రతినిత్యం చేసేది నీ సేవనే...

నా పైన నీకున్న ఈ ప్రేమకి...
నీ ఋణము తిరేనా ఈ జన్మకి...
ఓం
నమః
శివాయ

మహాశివరాత్రికి మహాదేవునికి
మహా గాన నివేదన

- బోడేపూడి నాగమణి



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 27, ఫిబ్రవరి 2025 ‖


# అక్రమ మద్యం రాకెట్ భగ్నం!

- ఎంఎల్సీ ఎన్నికల నేపథ్యంలో దాడులు
- కోళ్ల ఫారంలో 4,500 బాటిళ్ల నకిలీ మద్యం స్వాధీనం
- పశ్చిమ గోదావరి జిల్లా అబ్కారీ, మద్యపానం నియంత్రణ అధికారి కుమరేశన్ వెల్లడి







**భీమవరం, మహానాడు:** ఎంఎల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ఎక్సైజ్ అధికారులు అప్రమత్తమై అక్రమ మద్యం రవాణాపై దృష్టి సారించారు. ఈ క్రమంలో, పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో నిర్వహించిన దాడుల్లో భారీ పరిమాణంలో అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. తొలుత ఓ వ్యక్తిని రాయల్ గ్రాండ్ మాల్ట్ విస్కీ (180ఎంఎల్) రెండు బాటిళ్లతో అరెస్టు చేయగా, తదుపరి దర్యాప్తులో నర్సాపురం సమీపంలోని ఒక ఆక్వా ఫారంలో దాచిన 4,500 బాటిళ్లకు పైగా నకిలీ మద్యం స్వాధీనం చేసుకున్నారు.

ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నర్సా పురం మండలంలోని కొప్పర్రు గ్రామానికి చెందిన 35 ఏళ్ల గొల్ల మండల రాజబాబు, నర్సాపురం పట్టణానికి చెందిన 42 ఏళ్ల బార్రే జయరాజు అక్రమమద్యం వ్యాపారంలో పాల్గొన్నట్లు నిర్ధారణ అయ్యింది. అధికారులు ఈ మద్యం రాకెట్‌లో రాజకీయ సంబంధాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ అక్రమ మద్యం సరఫరా వ్యవహారం నర్సా పురం మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌కు సంబంధం ఉన్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆమె భర్త ద్వారా ఎన్నికల సమయంలో భారీగా మద్యం నిల్వ చేసినట్టు సమాచారం. ఎన్నికల కోసం తీసుకువచ్చిన మద్యం నిల్వల్ని ఇప్పుడు అక్రమంగా విక్రయిస్తున్నట్టు తెలుస్తోంది.

పశ్చిమ గోదావరి జిల్లా అబ్కారీ, మద్యపానం నియంత్రణ అధికారి డాక్టర్ కుమరేశన్ మాట్లాడుతూ ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ దాడిని నర్సాపురం ఎస్‌హెచ్‌ఓ రాంబాబు నేతృత్వంలో విజయవంతంగా అమలు చేశారు. సహాయ కమిషనర్ ప్రభు కుమార్, సహాయ మద్యపానం సూపరెంటెండెంట్ ప్రసాద్ రెడ్డి ముఖ్య భూమిక వహించారు. ఈ ఆపరేషన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, ఉప కమిషనర్ శ్రీలత పర్యవేక్షించారు. ఇదే సమయంలో సమీక్ష సమావేశంలో కమిషనర్ నిశాంత్ కుమార్ , రాహుల్ దేవ్ శర్మ ఆదాయ సేకరణ, నేర నియంత్రణ చర్యలను సమీక్షించారు. ఎన్నికల నైతికతను దెబ్బతీసే అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడానికి అధికార యంత్రాంగాన్ని మరింత అప్రమత్తం చేశారు. దాడుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా అధికారులను అభినందించారు.

ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతుండగా, మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముందంటున్నారు.

# జోగులాంబ ఆలయ ప్రధాన అర్చకుడిపై వేటు?

- రిపోర్టు ఇవ్వాలని గద్వాల కలెక్టర్ కు స్పీకర్ ఆదేశం
- దళిత ఎమ్మెల్యే ఫిర్యాదుతో ప్రసాద్ కుమార్ ఆగ్రహం
- స్థానిక పిఎస్‌లో ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే విజయుడు
- కొద్దిరోజులు అజ్ఞాతంలోకి వెళ్ళిన ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ



**జోగులాంబ, మహానాడు:** జోగులాంబ ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మపై వేటు పడే అవకాశం ఉంది. అలంపూర్ నియోజకవర్గ దళిత ఎమ్మెల్యే విజయుడు ఇచ్చిన ఫిర్యాదుతో జిల్లా యంత్రాంగం కదిలింది. తన హక్కులకు భంగం కలిగించారని అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ కు ఆలంపూర్ ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. సినిమా థియేటర్‌కు భార్య, పిల్లలతో కలిసి ఎమ్మెల్యే వెళ్లగా .. పూజారి ఆనంద్ శర్మ తన ముఖానికి మాస్క్ ధరించి.. వీడియోలు, ఫొటోలు తీశారు. అది గమనించిన ఎంఎల్‌ఏ ఎవరు మీరు? ఎందుకు ఫొటోలు తీస్తున్నారని ప్రశ్నించారు. తన నియోజకవర్గంలోని జోగులాంబ ఆలయం ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ తన ఫోటోలు, వీడియోలు తీసిన వ్యక్తి అని గుర్తించిన ఎమ్మెల్యే అలర్ట్ అయ్యారు. పూజారి ఆనంద్ శర్మ తనపై కుట్ర చేస్తున్నారని గుర్తించడంతో పాటు.. తన కుటుంబ సభ్యుల సమాచారం సైతం ఎవరికో చెరవేస్తున్నారని స్థానికంగా ఉన్న టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీస్లు.. విచారణ ప్రారంభించారు.

కొన్నాళ్ళు ఆనంద్ శర్మ పరారయ్యాడు. తనపై, తన కుటుంబ సభ్యులపై జరిగిన ఈ కుట్రపై ఎమ్మెల్యే విజయుడు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. విషయం క్షుణ్ణంగా పరిశీలించిన స్పీకర్ ప్రసాద్ కుమార్ పూజారి ఆనంద్ శర్మపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత ప్రజాప్రతినిధి ఫ్యామిలితో ఉండగా పూజారి ఆనంద్ శర్మ ఇలా ఎందుకు చేశారో సమగ్ర నివేదిక ఇవ్వాలంటూ.. గద్వాల కలెక్టర్ ను ఆదేశించారు. స్పీకర్ ఆదేశాలతో విచారణ జరుపుతున్న కలెక్టర్ మరో రెండు, మూడు రోజుల్లో నివేదిక స్పీకర్ కార్యాలయానికి అందజేయనున్నట్టు తెలుస్తోంది.

కలెక్టర్ నివేదిక ఆధారంగా స్పీకర్ నిర్ణయం తీసుకోనున్నారు. తప్పు చేసినట్టు తేలితే ఆనంద్ శర్మపై చర్యలు తీసుకోమని స్పీకర్ ఆదేశించే అవకాశం ఉంది. గతంలోనూ ఆలయంలో నిధుల దుర్వినియోగం, అమ్మవారి ఆభరణాల మాయం కేసుల్లో ఆనంద్ శర్మపై ఆరోపణలు ఉన్నాయి.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో పోలింగ్ ప్రక్రియ కీలకం

- బూత్ ఏజెంట్లకు దశ దిశ నిర్దేశించిన ఎమ్మెల్యే గోరంట్ల

**రాజమహేంద్రవరం, మహానాడు:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోలింగ్ ప్రక్రియ చాలా కీలకమని రూరల్ శాసన సభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. నేడు ఉదయం నుండి జరిగే పోలింగ్ దృష్ట్యా బుధవారం రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి రవిరాం కిరణ్ తో కలిసి గోరంట్ల కార్యాలయంలో పోలింగ్ బూత్ ఏజెంట్లకు సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ పోలింగ్ సెంటర్ లో ఓటు వేసేటప్పుడు బ్యాలెట్ పేపర్ లోక్రమ సంఖ్యలో మొదటి అభ్యర్థి అయిన మన పేరాబత్తుల రాజశేఖర్ పేరు పక్కన గల బాక్స్ లో ఎన్నికల అధికారి ఏర్పాటు చేసిన పెన్ తో మాత్రమే ఒకటవ నెంబర్ వేయాలని సూచించారు.

అలాగే బ్యాలెట్ పేపర్‌పై వేరే ఏ విధమైన గుర్తులు పెట్టడం, రాయడం చేయకూడదని, ఈ విషయాన్ని ప్రతి ఒక్క ఓటరుకి తెలిసే విధంగా పోలింగ్ సెంటర్ బయట అవగాహన కల్పించాలన్నారు. ఏ ఒక్క ఓటు కూడా ఇన్వాలిడ్ అవ్వకూడదని తెలిపారు. బూత్ లో పోలింగ్ ఏజెంట్లు పాటించవలసిన నియమాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, కడియం మండల టీడీపీ అధ్యక్షుడు రఘురాం, రొంపిచర్ల ఆంటోని, శీలం గోవిందు తదితరులు పాల్గొన్నారు.





జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, ఫిబ్రవరి 2025

## లయకారుడి కరుణా కటాక్ష వీక్షణాలు ప్రజలందరిపై ఉండాలి

- ఎమ్మెల్యే వసంత నివాసంలో ప్రత్యేక పూజలు
- సతీసమేతంగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్

**నందిగామ, మహానాడు:** ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై వుండటంతో పాటు, రాష్ట్రం సుభిక్షంగా వుండేవిధంగా శివపార్వతుల అనుగ్రహం వుండాలని కోరుకున్నట్టు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తన స్వగ్రామం ఐతవరంలోని వారి నివాసంలో బుధవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ఎంపి కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీతో కలిసి హాజరయ్యారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్- శిరీష దంప తులతో కలిసి పూజా కార్యక్రమంలో



పాల్గొన్నారు. అనం తరం ఎంపీ కేశినేని శివనాథ్, మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావును కలిశారు.



## అమరలింగేశ్వరునికి ఎమ్మెల్యే కన్నా విశేష పూజలు

**అమరావతి, మహానాడు:** మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా బుధవారం అమరావతిలోని అమరలింగేశ్వర స్వామి వారి సన్నిధిలో విశేష పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ దేవుని ప్రార్థించారు. అనంతరం అన్నదాన సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ బాల కోటేశ్వర స్వామికి ఎమ్మెల్యే ఆనందబాబు పూజలు

**అమృతలూరు, మహానాడు:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేమూరు నియోజకవర్గంలోని చుండూరు మండలం చుండూరు గ్రామంలో వేంచేసి ఉన్న బాల కోటేశ్వర స్వామి ఆలయం, అమర్తలూరు మండలం గోవాడ గ్రామంలో వేంచేసి వున్న శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆలయంలో



మహాశివరాత్రి సందర్భంగా బుధవారం విశేష పూజలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ ప్రజలపై ఆ పరమేశ్వరుని కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. వేమూరు నియోజకవర్గం వర్గ ప్రజలకు "మహా శివరాత్రి" శుభాకాంక్షలు తెలిపారు.

## భారతదేశపు మొట్టమొదటి హైపర్ లూప్ టెస్ట్ ట్రాక్ సిద్ధం

**న్యూఢిల్లీ:** భారతదేశపు మొట్టమొదటి హైపర్ లూప్ టెస్ట్ ట్రాక్ సిద్ధంగా ఉంది. ఐఐటీ మద్రాస్ రైల్వే మంత్రిత్వ శాఖ మద్దతుతో 422 మీటర్ల పొడవైన టెస్ట్ ట్రాక్‌ను



అభివృద్ధి చేసినట్టు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ టెస్ట్ ట్రాక్ ఫలితం ప్రకారం 350 కి.మీ.లను కేవలం 30 నిమిషాల్లోనే చేరుకోవచ్చు. అంటే ఢిల్లీ నుండి జైపూర్‌కు దాదాపు 300 కి.మీ.లను అరగంటలోపే వెళ్లవచ్చు.

## రింగులో కుప్పకూలిన బాక్సర్

**చండీగఢ్:** జైపూర్‌కు చెందిన బాక్సింగ్ ఛాంపియన్ మోహిత్ శర్మ (21) బాక్సింగ్ రింగులో గుండెపోటుతో మృతి చెందాడు. మొహాలీలోని చండీగఢ్ విశ్వవిద్యాలయంలో జరుగుతన్న బాక్సింగ్ మ్యాచ్ మధ్యలో హార్ట్ స్ట్రోక్ రావడంతో మోహిత్



ఒక్కసారిగా కుప్పకూలాడు. అక్కడి మెడికల్ టీమ్ వెంటనే స్పందించి తక్షణ వైద్య సహాయం అందించినప్పటికీ ప్రయోజనం లేకుండాపోయింది. హుటాహుటిన అతడిని సమీప ఆసుపత్రికి తరలించగా మోహిత్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

## బడుగు వర్గాల ఆత్మబంధువు కేశినేని వెంకయ్య

- ఎంపీ కేశినేని శివనాథ్, టిడిపి నాయకులు ఘన నివాళులు

**విజయవాడ, మహానాడు:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, విజయవాడలో తెలుగుదేశం పార్టీను బలోపేతం చేసేందుకు నగర తెలుగు దేశం పార్టీ తొలి కన్వీనర్‌గా కేశినేని వెంకయ్య పదవీ కాంక్ష లేకుండా కృషి చేశారని ఎంపీ కేశినేని శివనాథ్ ఆయన సేవలను కొనియాడారు. బుధవారం కేశినేని వెంకయ్య వర్ధంతి గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో నిర్వహించారు. ఎంపీ ముందుగా వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం టిడిపి నాయకులు వెంకయ్య నివాళులర్పించారు.

అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తన తాత వెంకయ్య విజయవాడ అర్బన్ తెలుగుదేశం పార్టీ ఫౌండర్ ప్రెసిడెంట్ గా పని చేశారని గుర్తు చేసుకున్నారు. టీడీపీ అభివృద్ధికి పనిచేయటంతో పాటు నందమూరి తారక రామారావుకి అండదండగా చేదోడు వాదోడుగా నిలి చాడన్నారు.



ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్, రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, సీనియర్ నాయకులు నరసింహచౌదరి, విజయవాడ అర్బన్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జి.వి.నరసింహారావు, విజయవాడ అర్బన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎమ్.డి ఇర్ఫాన్, నాయకులు యెర్నేని వేదవ్యాస్, అబీద్ హుస్సేన్, డాక్టర్ సంకె విశ్వ నాథం, వేశపోగు జాన్ భాస్కరరావు లతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయండి

- ఐ.టీ.,విద్యా శాఖ మంత్రి లోకేష్‌ను కోరిన హోంమంత్రి అనిత

**అమరావతి, మహానాడు:** ఉండవల్లి నివాసంలో రాష్ట్ర ఐ.టీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని బుధవారం హోంమంత్రి అనిత మర్యాదపూర్వకంగా కలిశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆ ఈశ్వరుడి అనుగ్రహం ఆయనపై ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హోంమంత్రి సొంత నియోజకవర్గం పాయకరావుపేటలో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఆమె వినతి పత్రం అందజేశారు. విశాఖపట్నం-చైన్నై పారిశ్రామిక కారిడార్, బల్క్ డ్రగ్ పార్క్, నక్కపల్లి కేంద్రంగా పారిశ్రామికాభివృద్ధికి అవకాశం ఉన్న నేపథ్యంలో అక్కడ యువతకు పరిశ్రమలకు కావలసిన శిక్షణనందించడంలో తోడ్పాటునందించాలని కోరారు.

తన నియోజకవర్గంలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి అక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అదేవిధంగా తన నియోజకవర్గం పాయకరావుపేటలోని ఎస్.రాయవరంలో బాలికల కోసం ప్రత్యేక జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలంటూ మరో వినతి పత్రం అందజేశారు. వ్యవసాయమే ఆధారంగా బతుకు సాగించే సాధారణ కుటుంబాలే తన నియోజక వర్గంలో అధికమని వివరించారు. చదువు ప్రాధాన్యం తెలుసుకుని చదివించాలనుకున్నతల్లిదండ్రులకు అమ్మాయిలను విద్యలో ప్రోత్సహించే క్రమంలో వ్యయ, ప్రయాసల అడ్డంకి రాకుండా ప్రత్యేక బాలికల కాలేజ్ ఏర్పాటు చేస్తే ఎంతోమంది ఆడబిడ్డలకు మేలు చేసిన వారవుతారని అక్కడ కాలేజ్ ఏర్పాటు ఆవశ్యకతను విద్యా శాఖ మంత్రి నారాలోకేశ్ కు హోంమంత్రి అనిత సవివరంగా తెలిపారు.

విజయవాడలోని హోంమంత్రి క్యాంపు కార్యాలయంలో ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్ జి.పాలరాజు(ఐజీ) హోంమంత్రి వంగలపూడి అనితని మర్యాదపూర్వకంగా



కలిశారు. 2017లో తెలుగుదేశం ప్రభుత్వం రూ.400 కోట్ల అంచనాతో అమరావతిలోని తుళ్లూరులో అయిదు ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ కార్యాలయ నిర్మాణ పనుల పురోగతిపై హోంమంత్రితో చర్చించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కక్షగట్టి ఆపిన పనులను ఆరు నెలల్లో 90శాతం పూర్తి చేసినట్టు తెలిపారు. ప్రయోగశాల పనులూ చురుగ్గా జరుగుతున్నాయన్నారు.

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మను, శివాలయంలో మహాదేవుడ్ని దర్శించుకొని హోంమంత్రి అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వేదమంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి ఆమెకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శివరాత్రి సందర్భంగా పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులతో హోంమంత్రి మాట్లాడి ఆలయ ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు.

## శివరాత్రి అందరి పండుగ


- బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండలో నిర్వహించిన మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు

**హన్మకొండ:** శివరాత్రి నాడు రాకేష్ రెడ్డి హన్మకొండలో గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు అభినందనలు. శివరాత్రి అంటే నిరాడంబర పండుగ, అందరి పండుగ. ప్రతి పండుగకు కొత్త బట్టలు కట్టుకుంటారు, కానీ ఈ పండుగకు కొత్త బట్టలు అవసరం లేదు. శివుడికి పూజ చేయాలంటే ఒక చెంబడు నీళ్ళు, ఒక బిల్వపత్రం చాలు.

ప్రతి పండుగకు పిండి వంటలు చేసుకుంటారు, కానీ ఈ పండుగకు అవి కూడా అవసరం లేదు. ఉపవాసం ఉండడం చాలు. సంక్రాంతి తర్వాత శివరాత్రి వస్తుంది. సంక్రాంతి చాలా ఖర్చుతో కూడుకున్న పండుగ, కానీ శివరాత్రి తక్కువ ఖర్చుతో జరిగే ఆధ్యాత్మిక పండుగ. ఒక ధనికుడు చేయగలడు, ఒక పేద కుటుంబం చేయగలడు.

శైవ తత్వానికి ప్రతీక ఓరుగల్లు జిల్లా. వరంగల్ జిల్లా శివ సంస్కృతికి ప్రసిద్ధి చెందిన ప్రాంతం. కాకతీయుల శైవపద్ధతులు మరింత ప్రసిద్ధి చెందాయి. అందుకే రామప్ప దేవాలయం, 1000 స్తంభాల గుడి, భద్రకాళి అమ్మవారు దేవాలయం వంటి దేవాలయాలు ఈ ప్రాంతానికి ముఖ్యమైనవి. వరంగల్ జిల్లా శిల్పకళ మరియు కాకతీయుల నాటి దేవాలయాలకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం.

పరమశివుడు తాండవ నాట్యం పేరిణి. పెరినికి పుట్టినిల్లు పేరిణి. శివరాత్రి పండుగలో శివుని తాండవ నృత్యం పూర్వికుల సంప్రదాయం. కాకతీయుల సంప్రదాయం - శివ పూజ ఈ కాకతీయుల గడ్డ మీద శివరాత్రి అంటే తెలంగాణ శివ తత్వాన్ని, తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించే పండుగ. భగవంతుడి నామస్మరణ లోనే



మనిషికి విముక్తి ఉంది.

దుష్ట శిక్షణ శిష్ట రక్షణకు మారు పేరు శివుడు. అలాంటి శివుడిని పూజిస్తే మంచి కల్గుతుంది. మనిషి ఎంత ఎత్తుకు ఎదిగినా ఏదో లోటు ఉంటుంది. భగవంతుడి నామస్మరణలో ప్రశాంతత ఉంటుంది. రంగరాజన్ మీద దాడి జరుగుతే అందరం బాధపడ్డాం. భగవంతుడు సేవలో జీవితం త్యాగం చేశారు. ఆయన మీద జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించి తీరాలి. అలాంటి వారిని కాపాడుకోవడం మన కర్తవ్యం. శివుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరు కుంటున్నాను.

## కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనం

**కోటప్పకొండ:** మహా శివరాత్రి మహోత్సవాన్ని పురస్కరిం చుకుని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబుతో కలిసి కోటప్ప కొండలోని శ్రీ త్రికోటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది..

- రుణం కట్టలేదని బైక్‌ను తీసుకుపోయిన బ్యాంక్ అధికారులు
- భోరుమన్న రైతు కుటుంబ సభ్యులు

**గడ్డమల్లయ్యగూడ, మహానాడు:** రంగారెడ్డి - యాచారం మండలం గడ్డమల్లయ్యగూడలో ఓ రైతుకు అవమానం జరిగింది. రుణం కట్ట లేదని సహకార బ్యాంక్ అధికారులు రైతుకు చెందిన బైక్ ను పట్టుకు పోయారు. మేడిపల్లి గ్రామంలో రైతు ఇక్కె పర్వతాలుకు చెందిన భూమిని ఫార్మాసిటీలో భాగంగా ప్రభుత్వం సేకరించింది. అయితే ఆ సమయంలో రైతులకు భూమిపై ఎలాంటి రుణాలు ఉన్నా ప్రభుత్వమే చెల్లిస్తుందని హామీ ఇచ్చింది. కానీ, ప్రభుత్వం ఇప్పుడు అవేమీ పట్టించుకోకపోవడంతో.. రైతులను బెదిరింపులకు గురి చేస్తూ బైక్‌ను బ్యాంక్ అధికారులు పట్టుకుపోయారు.

దీంతో తమను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని రైతు కుటుంబ సభ్యులు బోరుమంటున్నారు.

## మహాశివరాత్రి వేడుకల్లో విషాదం!

- పుణ్యస్నానానికి దిగిన యువకుల గల్లంతు
- ఆందోళనలో తాడిపూడి

**తాడిపూడి, మహానాడు:** తూర్పుగోదావరి జిల్లాలో మహాశివరాత్రి వేడుకల్లో విషాదం నెలకొంది. తాళ్లపూడి మండలం తాడిపూడి స్నాన ఘట్టం వద్ద గోదావరిలో పుణ్య స్నానానికి దిగిన ఐదుగురు యువకులు గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు గజ ఈతగాళ్ళతో గాలిస్తున్నారు. తాడిపూడి గ్రామానికి చెందిన తిరుమల శెట్టి పవన్ (17), పడాల దుర్గాప్రసాద్ (19), అనిసెట్టి పవన్ (19), గర్రె ఆకాష్ (19), పడాల సాయి(19) ప్రమాదంలో చిక్కుకున్న వారిలో ఉన్నారు.



బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారి మరియు మల్లేశ్వరస్వామి వారి దర్శనం చేసుకుని పూజలు నిర్వహించిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు



అమరావతిలోని అమర రామ లింగేశ్వర స్వామి దర్శనం చేసుకున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు



కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలోని శ్రీ మల్లప్ప గుట్ట మల్లిఖార్జున స్వామి దేవాలయంలో జరిగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్

06

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, ఫిబ్రవరి 2025

## ఆ పరమేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- మహాశివరాత్రి పూజల్లో పాల్గొనడం ఎంతో ఆనందం
- ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

**ఐతవరం, మహానాడు:** మైలవరం శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ స్వగ్రామం ఐతవరంలోని వారి స్వగృహంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం విశేష పూజలు జరిగాయి. ఈ శుభకార్యంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది.. ఆ పరమేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలని, రాష్ట్రం సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాను. మహాశివరాత్రి రోజన ఆ శివపార్వతుల అనుగ్రహం ప్రజలపై రాష్ట్రంపై వుండాలి కోరుకున్నాను అని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హెూంమంత్రి వసంత నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, ఏపీ మాదిగ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు,





## సిద్ధేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాని దంపతులు

**చంద్రగిరి, మహానాడు:** తలకోన సిద్ధేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు జరిగాయి. బుధవారం ఉదయం అభిషేక పూజలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు, ఈవో, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణకుంభస్వాగతం పలికారు. అభిషేక పూజ అనంతరం సిద్ధేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించి అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మహాశివరాత్రి పర్వదిన పురస్కరించుకుని విశేషంగా వచ్చే భక్తులకు త్వరితగతిన దర్శన భాగ్యం, తీర్థప్రసాదాలతో పాటుగా, మంచినీరు, అన్నప్రసాద వితరణలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.







## కోటప్పకొండపై ఘనంగా మహాశివరాత్రి మహెూత్సవాలు

- త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి, ఎమ్మెల్యేలు
- ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎమ్మెల్యే చదలవాడ

**కోటప్పకొండ, మహానాడు:** మహాశివరాత్రి మహెూత్సవాలు కోటప్పకొండపై ఘనంగా జరుగు తున్నాయి. తిరునాళ్ల సందర్భంగా





భక్తులు త్రికోటేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. ఏర్పాట్లను ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు పర్యవేక్షిస్తున్నారు. వైద్య శిబిరం, మంచినీరు, మజ్జిగ, బిస్కెట్లతోపాటు అన్న ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేస్తున్నారు. టీమ్ చదలవాడ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమలు జరుగు తున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా



కోటప్పకొండకు కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ప్రభుత్వ చీప్ విప్ వినుకొండ శాసన సభ్యుడు జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు. మక్కెన మల్లికార్జునరావు, తదితరులు త్రికోటేశ్వరస్వామిని దర్శించుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, ఫిబ్రవరి 2025 ||

## వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలి

- ఆలయ అభివృద్ధికి కేసీఆర్ హయాంలో 250 కోట్లు ఖర్చు చేశాం
- సిరిసిల్ల చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి
- సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై వేధింపులు ఆపాలి
- కేటీఆర్ ఫోటో పెట్టుకున్నందుకు టీ స్టాల్ ను తీసేయించిన దుర్మార్గపు ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం
- రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే చేనేత జిల్లాగా పేరుపొందింది.. చేనేత కార్మికుల కోసం కేటీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారు
- వేములవాడలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత



**వేములవాడ:** ప్రముఖ శైవ క్షేత్రమైన వేములవాడలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో మొదలైన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన అభివృద్ధి కొనసాగాలని అన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....తెలంగాణకు కొంగుబంగారం లాంటి రాజరాజేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. వేములవాడ అభివృద్ధికి కేసిఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం కేసీఆర్ రూ. 250 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. అయితే, ప్రభుత్వాలు మారినంత మాత్రాన అభివృద్ధి ఆగవద్దని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ హయాంలో గుడి చెరువు వద్ద 30 ఎకరాలను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆలయానికి అందించిందని, ప్రస్తుతం అక్కడ అభివృద్ధి జరగడం లేదని స్థానికులు చెబుతున్నారని, కాబట్టి అక్కడ అభివృద్ధి పనులను కొనసాగించి త్వరగా పూర్తిచేయాలని సూచించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే చేనేత జిల్లాగా పేరు పొందిందని, చేనేత కార్మికుల కోసం నాడు మంత్రిగా కేటీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడం లేదని, తద్వారా సిరిసిల్ల మళ్లీ ఉరిసిల్లగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

సిరిసిల్ల చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, అన్ని నియోజకవర్గాలను ప్రభుత్వం సమానంగా చూడాలని సూచన చేశారు. సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ వేధింపులు ఎక్కువయ్యాయని, కేటీఆర్ ఫోటో పెట్టుకున్నందుకు టీ స్టాల్ ను తీసేయించిన దుర్మార్గపు ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఇంత భేదభావం అక్కరలేదని, తక్షణమే ఇట్లాంటి కక్షపూరిత వ్యవహారాలను విరమించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.

## రెండు రోజుల్లో టన్నెల్ చిక్కుకున్న వారిని వెలికి తీయడానికి కార్యాచరణ ప్రణాళిక

- మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

**(శ్రీశైలం ఎడమ కాలువ స్వరంగ మార్గం నుండి)**

శ్రీశైలం ఎడమ కాలువ పనుల్లో జరిగిన ప్రమాద సంఘటనలో చిక్కుకున్న ఎనిమిది మందిని రెండు రోజుల్లో సురక్షితంగా తీసుకురావడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్టు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రకటించారు నేడు మధ్యాహ్నం మరోసారి ఎస్ ఎల్ వి సి ప్రమాదం సంఘటన స్థలంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయ కార్యక్రమాలను సమీక్షించారు.



రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్లమెంటు సభ్యులు మల్లు రవి, శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి, విపత్తుల నిర్వహణ



శాఖ ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, జిల్లా కలెక్టర్ సంతోష్, సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఏజెన్సీ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

అనంతరం, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, మల్లు రవితో కలిసి ఉత్తంకుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, టన్నెల్ నిర్మాణ రంగంలోనూ, సొరంగ మార్గంలో జరిగే ప్రమాదాలను ఎదుర్కొనడంలో అత్యంత ప్రతిభావంతమైన భారత సరిహద్దుదళం నిపుణులను నేడు పిలిపించి పరిస్థితులను సమీక్షించామని తెలిపారు.

సొరంగంలో చిక్కుకున్న వారిని రెండు రోజుల్లోగా బయటికి తీయనున్నామని దీనికి సంబంధించిన కార్యాచరణ నేడు సాయంత్రమే ప్రారంభిస్తున్నట్టు వెల్లడించారు. దేశంలో అందుబాటులో ఉన్న అత్యున్నత ఇంజనీరింగ్, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ సహాయ చర్యలకు పూర్తిస్థాయిలో ఉపయోగిస్తున్నామని వివరించారు. ఎస్ ఎల్ బి సి ప్రమాద సంఘటన జరిగిన మూడు గంటల్లో సంఘటనా స్థలానికి వచ్చి మంత్రుల బృందం సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించిన విషయాన్ని ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.

రెస్క్యూ టిమ్స్ నిరంతరం శ్రమిస్తున్నాయని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో ప్రమాదవశాత్తు చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను రక్షించేందుకు రెస్క్యూ బృందం నేడు సాయంత్రం నుండే పనులను వేగవంతం చేయనుందన్నారు. ర్యాట్ హోల్ మైనర్ సేవలు వినియోగిస్తున్నామని, దేశంలో ఉన్న అత్యున్నత పరిజ్ఞానాన్ని, సదుపాయాలను ఉపయోగించుకుని సహాయక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. భారత సరిహద్దు రక్షణాదళం (ఇండియా బోర్డర్ ఆర్గనైజేషన్) సేవలను వినియోగించుకుంటున్నట్లు తెలిపారు.

టన్నెల్ లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తీసివేయడం, ద్వారా డిబిఎం ముందుభాగం చెరుకోనున్నట్లు తెలిపారు. డిబిఎం చివరి భాగాలను గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్లు మంత్రి వివరించారు. అనంతరం ఆర్మీ, నేవీ, %చీణ=ఖీ%, ర్యాట్ హోలర్స్ సహాయంతో వారిని వెలికి తీయనన్నట్టు ప్రకటించారు. టన్నెల్లో చిక్కుకున్నవారు ఇప్పటికీ సజీవంగా ఉన్నట్టు ఆశాభావం వ్యక్తం చేశారు.

అయితే ఈ సహాయ కార్యక్రమాలు పాల్గొని వారి భద్రతకు ఇప్పటివరకు చాలా ప్రాధాన్యత ఇచ్చామని, వారి భద్రతా చర్యలు చేపట్టిన తర్వాతనే ఈ రెస్క్యూ ఆపరేషన్ లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. టన్నెల్ లో దాదాపు 200 మీటర్ల మేర బురద, నీరు పేరుకుపోయిందని తెలిపారు. దీనితో సహాయ కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం కలిగిన విషయాన్ని గుర్తు చేశారు.

నేడు వచ్చిన ఆర్మీ నిపుణులు టన్నెల్లోకి వెళ్లి పరిస్థితులను పూర్తిగా అంచనా వేశారని అన్నారు. సహాయక చర్యలు ఇప్పటి నుంచి త్వరగా చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రమాద సంఘటన జరిగిన వెంటనే, మూడు గంటలలోపు నుండే మంత్రుల బృందం నిరంతరం అధికారులకు అందుబాటులో ఉంటూ... సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు సాగే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణా శాఖ స్పెషల్ సి.ఎస్. అర్వింద్ కుమార్, SPDCL సీఎండీ ముషరాఫ్ అలీ, స్పెషల్ ఆఫీశర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, IG చౌహన్, L&T టన్నెల్ రంగ నిపుణులు క్రిస్ కూపర్, రాబిన్స్ కంపెనీ ప్రతినిధి గ్రేన్ మేకర్డ్, ఉత్తరాకండ్‌లో ఇలాంటి దుర్ఘటనలో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన నిపుణుల బృందం, ఆర్మీ, MoRTH, NHIDCL (National highways infra dev),NDRF, SDR, SCCL ఉత్తర కాశీ టన్నెల్ రెస్క్యూ ర్యాట్ మైనర్స్ గ్రూప్ ప్రతినిధి ఫిరోజ్ కురేషి, ఇతర ఉన్నతాధికారుల బృందం హాజరయ్యారు.





## కన్నుల పండుగగా కోటిపల్లి "కోటి దీపోత్సవం"

- హాజరైన మంత్రి సుభాష్ , ఆర్డీవో దంపతులు

**కె. గంగవరం:** విశిష్ట చరిత్ర కలిగిన కోటిపల్లిలోని శైవపుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వరాలయంలో మహా శివరాత్రి పర్వదినాన కోటి దీపారాధన కన్నుల పండుగగా జరిగింది.

ఈ కోటి దీపారాధన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ , ఉత్సవ కమిటీ చైర్మన్, రామచంద్రపురం ఆర్డీవో డి అఖిల దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బేడా మండపంపై స్వామివారి ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేశారు. అనంతరం దీపం వెలిగించి కోటి దీపోత్సవం కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం , చీకట్ల సోమేష్, రాము, రామకృష్ణ, సత్తిబాబు, రేవు శ్రీను, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## భక్తులను మైమరపించిన మెగా భక్తి సంగీత విభావరి

- శివనామ స్మరణతో మారుమోగిన ద్రాక్షారామ
- అలరించిన సినీ గాయకులు మంగ్లీ, మాళవిక, కృష్ణ చైతన్య, వైష్ణవి, సాయి శిల్ప, మృదుల.
- భక్తుల జాగరణ కోసమే సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్

**రామచంద్రపురం:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ఆధ్వర్యంలో ద్రాక్షారామ ఎస్విఆర్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన భక్తి సంగీత విభావరి భక్తులను అలరించింది. శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామివారి దేవస్థానం ద్రాక్షారామంలో జరిగిన ఈ సంగీత విభావరిలో ప్రముఖ సినీ గాయకులు మంగ్లీ, నంది అవార్డు గ్రహీత మాళవిక, సినీ గాయకులు కృష్ణ చైతన్య, సాయిశిల్ప, వైష్ణవి,మృదులలు అద్భుతంగా పాడి భక్తులను అలరించి మెప్పించారు.

సంగీత విభావరి ప్రారంభం నుంచి ప్రాంగణమంతా శివనామ స్మరణతో, భక్తి పారవశ్యంతో సాగింది. ఓంకార దమరుక నాదాలతో మారుమోగింది. పలు నృత్య బృందాలు చేసిన నాట్యాలు కూడా భక్తులను సంగీత పారవశ్యంలో మైమరిపించేలా చేసాయి. రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ఈ కార్యక్రమం సాగుతుందని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం వెల్లడించారు. అంగ రంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, పలువురు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందు కున్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని ఫౌండేషన్ చైర్మన్ సత్యం వెల్లడించారు.







## రాహుల్ గాంధీ పేరిట భట్టి పూజలు

- రాష్ట్ర ప్రజలు సుబీక్షంగా ఉండాలి
- రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు,
- జాతరలో చిన్న నాటి మిత్రులతో కలసి మిఠాయిలు కొనుక్కొని సందడి
- మహాశివరాత్రి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**వైరా:** రాష్ట్ర ప్రజలు సబీక్షంగా ఉండాలని, ప్రపంచంలో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారంతా క్షేమంగా ఉండాలని, అభివృద్ధి చెందాలని ఆ శివపార్వతులను వేడు కున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన శ్రీమతి మల్లు నందినితో కలిసి స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలోని పురాతన శివాలయం లో, మధిర నియోజకవర్గ కేంద్రంలోనీ శివాలయంలో, చింతకాని మండలం నేరేడ, ముదిగొండ మండలం వల్లభి శివాలయాల్లో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ కుటుంబం పేరిట దేవాలయాల్లో పూజలు చేయించారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులందరి పేరుపేరునా డిప్యూటీ సీఎం పూజలు చేయించారు. వారంతా సుభిక్షంగా ఉండాలని, మంచి కీర్తిని గడించాలని డిప్యూటీ సీఎం పూజలు చేయించారు.

ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఆయన పూజలు నిర్వహించారు. స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల పూజ అనంతరం జాతరలో ఏర్పాటుచేసిన దుకాణాల్లో చిన్ననాటి మిత్రులతో కలిసి కలియతిరిగారు. మిఠాయిలు కొనుగోలు చేసి మిత్రులకు పంచుతూ ఆనందంగా గడిపారు.

ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## శ్రీవారి భక్తులను మోసం చేస్తున్న మహ్మద్ జావేద్‌ఖాన్

- టీటీడీ చైర్మన్ నాయుడు ఫోటో వాట్సాప్ డీపీ
- ఎన్ఆర్ఐ భక్తుడు గోపాల్ రాజు చైర్మన్‌కి ఫిర్యాదు

**హైదరాబాద్:** టీటీడీ పీఆర్వో అని చెప్పుకుంటూ ప్రసాద్ అనే పేరుతో చెలామణి అవుతూ టీటీడీ చైర్మన్ నాయుడు ఫోటోను వాట్సాప్ డీపీగా పెట్టుకుని తిరుమల సమాచారం అనే గ్రూప్ ద్వారా ఎన్ఆర్ఐ భక్తుల నుండి శ్రీవారి దర్శన టికెట్ల ఆశజూపి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఎన్ఆర్ఐ భక్తుడు గోపాల్ రాజు చైర్మన్ కి ఫిర్యాదు చేశారు.

ఈ నేపథ్యంలో చైర్మన్ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని టీటీడీ విజిలెన్స్ వింగ్ అధికారులను చైర్మన్ ఆదేశించారు. విజిలెన్స్ వింగ్ సిబ్బంది బాధితుడి నుండి వివరాలు సేకరించి చేపట్టిన ప్రాథమిక విచారణలో నిందితుడు హైదరాబాద్ లోని ఓల్డ్ సిటీకి చెందిన మహ్మద్ జావేద్ ఖాన్ గా గుర్తించారు. విజిలెన్స్ ఫిర్యాదుతో తిరుమల టూ టౌన్ పోలీసులు ఎఫ్ఐఆర్ నెం: 18/2025తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈ క్రమంలో నిందితుడు వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎన్ఆర్ఐ భక్తుల నుండి దర్శనం పేరుతో భారీ మొత్తంలో వసూలు చేస్తూ వారి దగ్గర నుండి డబ్బు ముట్టాక వారిని గ్రూప్ నుండి రిమూవ్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. శ్రీవారి భక్తులను మోసం చేసే ఏ ఒక్కరిని ఉపేక్షించమని, దళారులు, మోసగాళ్లపై కఠిన చర్యలు తప్పవని చైర్మన్ హెచ్చరించారు.

ఈ సందర్భంగా నకిలీ వెబ్ సైట్లను, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అబద్ధపు ప్రచారాలు నమ్మవద్దని, టీటీడీ అధికారిక వెబ్ సైట్ ద్వారానే దర్శనం, వసతి బుక్ చేసుకోవాలని భక్తులకు సూచించారు.

## మేధావుల నోళ్లు ఎస్సెల్బీసీ విషయంలో మాత్రం నోరెత్తడం లేదు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్:** 36 సార్లు ఢిల్లీకి పోయినా మూడు రూపాయలు తెచ్చింది లేదు. ఎస్సెల్బీసీ సొరంగం కూలి ఎనిమిది మంది కార్మికులు చిక్కుకుంటే ఎన్నికల ప్రచారంలో మునిగి తేలావ్. మూడు నెలలుగా జీతాల్లేక అల్లాడు తున్నామని కార్మికులు వాపోతుంటే ఎన్నికల ప్రచారం ముగించుకుని నిమ్మలంగా మళ్లీ హస్తిన బాటపట్టావ్.

సొరంగంలో సహాయక చర్యలు ఒక్కడుగు ముందుకు .. వందడుగులు వెనక్కి అన్నట్లుగా ఉంది. అక్కడ ఆక్సిజన్ లేదు. కన్వేయర్ బెల్టు తెగిపోయింది. 96 గంటలు దాటినా ఒక్కడుగూ ముందుకు పడడం లేదు. కాళేశ్వరం పర్రెల మీద శ్రీశైలం అగ్ని ప్రమాదం మీద కారుకూతలు కూసి, విషపు రాతలు రాసిన మేధావుల నోళ్లు ఎస్సెల్బీసీ విషయంలో మాత్రం నోరెత్తడం లేదు. హస్తిన యాత్రలు మాని ఆ కార్మికుల గోడు వినండి. ఆ సొరంగంలో చిక్కుకున్న కార్మికుల కుటుంబాలకు ధైర్యాన్ని ఇవ్వండి. అక్కడ చిక్కుకున్నవి సాధారణ ప్రాణాలు కాదు .. ఈ జాతి సంపద.

## నేను అరెస్ట్ కాలేదు

- పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు:** తనను దుబాయిలో అరెస్ట్ చేశారని ప్రచారం జరుగుతోందని, అందులో ఏ మాత్రం వాస్తవం లేదని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఓ వీడియో విడుదల చేశారు. 'నేను, నా ఇంట్లో హైదారాబాద్ మణికొండలో ఉన్నాను. తప్పుడు ప్రచారం నమ్మకండి. ప్రజలందరికీ శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు. నా తాండూర్ ప్రజలకు శివరాత్రి పండుగ శుభాకాంక్షలు' అని రోహిత్ రెడ్డి ఓ వీడియో విడుదల చేశారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

08

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 27, ఫిబ్రవరి 2025 ||



## అందమా అందమా అంటూ '8 వసంతాలు' ఫస్ట్ సింగిల్

మోస్ట్ సక్సెస్ ఫుల్ పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ బిగ్ స్టార్లతో హై-బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లను నిర్మించడమే కాకుండా కంటెంట్-రిచ్ మూవీలను రూపొందిస్తోంది. ఇంటర్నేషనల్ అవార్డులు గెలుచుకుని విమర్శకుల ప్రశంసలు పొంది 'మను'తో దర్శకుడిగా డెబ్యు చేసి దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టితో కాన్సెప్ట్ బేస్డ్ మూవీ '8 వసంతాలు'ను నిర్మిస్తున్నారు. MAD ఫేమ్ అనంతిక సనీల్‌కుమార్ ఈ మూవీలో హీరోయన్. ఇందులో ఆమె శుద్ధి అయోధ్య పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ ఇప్పటికే మంచి క్రియేట్ చేసింది. మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేస్తున్నారు. ఈ సినిమాలో ఫస్ట్ సింగిల్ అందమా అందమా మార్చి 3న విడుదల కానుంది. స్టార్ కంపోజర్ హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ పాట కోసం బ్లాక్ బస్టర్ ట్యూన్ ని కంపోజ్ చేశారు. వనమాలి రాసిన ఈ పాటని హేషమ్ అబ్దుల్ వహాబ్ ఆవని మల్హార్ పాడారు. సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లీడ్ పెయిర్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్ గా వుంది.

## 'టుక్ టుక్' మ్యాజిక్‌తో ఎంటర్‌టైన్‌మెంట్

వైవిధ్యమైన సినిమాలకు, న్యూ కాన్సెప్ట్‌లకు, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రాలకు తెలుగులో ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అలాంటి చిత్రాలను చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేకుండా అఖండ విజయాన్ని అందిస్తుంటారు మన తెలుగు ప్రేక్షకులు. ఇప్పుడు ఈ కోవలోనే ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం



'టుక్ టుక్'. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మహా శివరాత్రి కానుకగా విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ " న్యూ ఏజ్ స్టోరీతో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌కు కొత్త అనుభూతిని పంచుతుంది. ముఖ్యంగా ఈ చిత్రంలో ఉండే స్కూటర్ కమ్ ఆటో ఎన్నో మ్యాజికల్ పవర్స్‌ను కలిగి ఉంటుంది. అందరూ ఆ వెహికల్ ప్రేమలో పడిపోతారు. దానికి ఓ మంచి రహస్యం కూడా ఉంటుంది. సినిమాలో ఎంతో ఎంటర్‌టైన్‌మెంట్‌ను కూడా పంచుతుంది. యువతరం నచ్చే అంశాలతో పాటు కుటుంబ ప్రేక్షకులు మెచ్చే భావోద్వేగాలు కూడా ఈ చిత్రంలో ఉన్నాయి. తప్పకుండా ఈ చిత్రం అన్ని వర్గాల ఆదరణ పొందుతుందనే విశ్వాసం వుంది' అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ " సుప్రీత్ సి కృష్ణ దర్శకత్వం వహించిన, "టుక్ టుక్" ఒక ఆహ్లాదకరమైన సినిమాటిక్ అనుభూతిని అందిచేలా ఉంటుంది. అసలు కథలో ఆ స్కూటర్ కమ్ ఆటో పాత్ర ఏంటి అనేది సినిమాలో ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. ఈ కథ ఒక గ్రామం నేపథ్యంలో కొనసాగుతుంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుంది. ఈ వేసవికి ప్రేక్షకులకు మంచి వినోదం అందించండానికి మార్చి 21న మా టుక్ టుక్ రెడీ అవుతోంది' అన్నారు.



## మళ్ళీ వస్తున్న బాలయ్య 'ఆదిత్య 369'

నటసింహం నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో శ్రీ దేవి మూవీస్ సంస్థ నిర్మించిన తొలి భారతీయ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' నేటి సాంకేతికతలకి అనుగుణంగా డిజిటలైజ్ చేయబడి ఈ సమ్మర్ లో గ్రాండ్ రీ-రిలీజ్ కి సిద్దం అవుతో%శీ%ది. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ నేపథ్యంలో వచ్చిన మొదటి సినిమాగా పేరొందిన ఈ చిత్రం శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాణంలో సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో రూపొందింది. శ్రీ కృష్ణదేవరాయలుగా నందమూరి బాలకృష్ణ నటన, సింగీతం దర్శక నైపుణ్యం, ఎస్. పి బాల సుబ్రహ్మణ్యం గాత్రం-సమర్పణ, జంధ్యాల సంభాషణలు, ఇళయరాజా అద్భుత సంగీతం, శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణ విలువలు, ఇతర నటీనటుల ప్రతిభ, అబ్బుర పరిచే సెట్స్, ఫైట్స్, దుస్తులు, నృత్యం ఇలా ప్రతీ ఒక్కరు చరిత్రలో నిలిచిపోయేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్రలు పోషించారు. చలనచిత్ర పరిశ్రమలో ఎన్నో సినిమాలు ఉన్నా , కొన్ని ప్రజల హృదయాల్లో, కళాభిమానుల లైబ్రరీలలో ఉండిపోయేవి, వాళ్లు ఎప్పుడూ మాట్లాడుకునేవి ఉంటాయి... ఆ కోవకు చెందిన చిత్రమే 'ఆదిత్య 369'.



## మార్చి 7న తెలుగులో 'ఛావా'

ఛత్రపతి శంభాజీ మహారాజ్ వీరగాధని వివరించే చారిత్రక ఇతిహాసం, అపూర్వమైన ప్రశంసలు అందుకొని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతున్న బ్లాక్ బస్టర్ 'ఛావా' తెలుగు రిలీజ్ కు సిద్ధంగా ఉంది! మొదట హిందీలో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల డిమాండ్‌కు అనుగుణంగా ఇప్పుడు మార్చి 7, 2025న తెలుగులో డబ్ చేయబడి థియేటర్లలో విడుదల కానుంది. సౌత్ ఇండియన్ సినిమా పవర్‌హౌస్ అయిన ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్స్ ద్వారా ఛావా తెలుగులో రిలీజ్ కానుంది. 300 కంటే ఎక్కువ బ్లాక్ బస్టర్ తెలుగు, హిందీ, ఇంగ్లీష్ చిత్రాలను రిలీజ్ చేసిన ట్రాక్ రికార్డ్ వున్న గీతా ఆర్ట్స్ ఛావా సినిమాప్రతి మూలకు చేరేలా చూసుకోవడానికి పర్ఫెక్ట్ పార్ట్నర్.

దినేష్ విజన్ మాడ్డాక్ ఫిల్మ్స్ నిర్మించిన ఛావాలో విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించారు, రష్మిక మందన్న యేసుబాయి భోంస్లేగా, అక్షయ్ ఖన్నా ఔరంగజేబుగా, డయానా పెంటీ జినత్-ఉన్-నిస్సా బేగంగా, అశుతోష్ రాణా హంబిర్రావ్ మోహితేగా, దివ్య దత్తా సోయారాబాయిగా నటించారు. ఫిబ్రవరి 14న విడుదలైనప్పటి నుండి ఈ చిత్రం రికార్డు స్థాయిలో వసూళ్లు సాధించింది, కేవలం 11 రోజుల్లో భారతదేశంలో ?417.20 కోట్ల GBOCని అధిగమించింది.

## ఇంగ్లీష్ రాని ప్రాజెక్ట్ మేనేజర్ 'విజ్ఞాన్ కుమార్' క్యారెక్టర్



విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా తెరకెక్కుతోంది. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నుంచి జీవన్ కుమార్ నటించిన ఇంగ్లీష్ రాని ప్రాజెక్ట్ మేనేజర్ 'విజ్ఞాన్ కుమార్' క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. విగ్ పెట్టుకునే విజ్ఞాన్ కుమార్ ఇంగ్లీష్ రాకున్నా ప్రాజెక్ట్ మేనేజర్ గా తన టీమ్ ను ఎలా లీడ్ చేశాడు, ఇలాంటి ప్రాజెక్ట్ మేనేజర్ తో ఇతర ఎంప్లాయిస్ ఎలాంటి పాట్లు పడ్డారు అనేది ఎంటర్ టైనింగ్ గా ఉండబోతోంది. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

## యాక్షన్-ప్యాక్డ్ టీజర్ "మిస్టర్ ఎక్స్"

ఆర్య, గౌతమ్ కార్తీక్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మోఎస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ మిస్టర్ ఎక్స్. ఎఫ్ఐఆర్ సినిమాతో ఆకట్టుకున్న మను ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్ పై ఎస్ లక్ష్మణ్ కుమార్ నిర్మించారు. తాజాగా మేకర్స్ ఈ సినిమా టీజర్ ను విడుదల చేశారు.

ఈ టీజర్ భారతదేశ సీక్రెట్ సర్వీస్ లోని హీరోల జీవితాల గురించి ఇంటెన్స్ యాక్షన్-ప్యాక్డ్ కథనాన్ని అందిస్తుంది. మంజు వారియర్ వాయిస్ ఓవర్ మిస్ అయిన న్యూక్లియర్ డివైజ్ గురించి తెలియజేస్తుంది,"మనం దానిని భద్రపరచకపోతే, ఏ క్షణంలోనైనా ఎక్కడైనా ఎటాక్ జరగవచ్చు" అని ఆమె చెప్పడం ఉత్కంఠతని పెంచింది. ఆ డివైజ్ ట్రాక్ చేయడానికి, ఎటాక్ ని ఆపడానికి ది ఎక్స్ ఫోర్స్ – ఆర్య, గౌతమ్ కార్తీక్, శరత్ కుమార్ నేతృత్వంలోని ఎలైట్ గూఢచారుల బృందం తెరపైకి వస్తోంది. అయితే,



టీజర్ టీంలో జరిగే ద్రోహాన్ని సూచించడంతో సినిమా డార్క్ సైడ్ ని ప్రజెంట్ చేస్తోంది. ఇందులో అతుల్య రవి, రైజా విల్సన్, అనఘ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144